
2 లో

## విద్యుత్ షాక్ తో లైన్ మెన్ కు తీవ్ర గాయాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 20 గురువారం సంపుటి : 28 సంచిక : 148

# అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించిన మంత్రి డోలా




అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలులో ప్రకాశం భవనంలోని స్పందన సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ,సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖామాత్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. మంత్రితో పాటు జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యే లు, ఇన్చార్జి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ గారు, కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. పరిచయ కార్యక్రమం తర్వాత విందు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

అగ్ని న్యూస్, అమరావతి:

రాష్ట్రంలో మొత్తం 19 మంది ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి జీఏడీకి అటాచ్ చేశారు.ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ జీఏడీకి అటాచ్ చేశారు. అలాగే పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ జీఏడీకి అటాచ్ చేశారు.జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా శశిభూషణ్ కుమార్ వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్‌కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేది, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్ సింఘాల్ ,పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా సిద్ధార్థ్ జైన్, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్,నైపుణ్యాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శిగా సౌరభ్‌గౌర్‌కు అదనపు బాధ్యతలు,పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్,ఐటీ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోన శశిధర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు,ఉద్యాన, మత్స్యశాఖ సహకార విభాగాల కార్యదర్శిగా బాబు,ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్‌గా కాటమనేని భాస్కర్ , ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్న,ఆర్థికశాఖ వ్యయ విభాగం కార్యదర్శిగా ఎం.జానకి,పశుసంవర్ధకశాఖ కార్యదర్శిగా ఎం.ఎం.నాయక్ ,గనులశాఖ కమిషనర్, డైరెక్టర్‌గా తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్,ఏపీఎండీసీ ఎండీగా ప్రవీణ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు తిరుపతి జేసీకి జిల్లా కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు,జీఏడీకి రిపోర్ట్ చేయాలని మురళీధర్‌రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. ఆర్థికశాఖ కార్యదర్శిగా వి.వినయ్ చంద్ ను నియమించారు.

# బియ్యం వాహనాలను తొలగించేందుకు రంగం సిద్ధం



అగ్ని న్యూస్,అమరావతి: ఎండీయు వాహనదారులపై వస్తున్న పలు ఆరోపణల మేరకు ప్రభుత్వం ఎండీయు వ్యవస్థను పూర్తిగా తొలగించే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎండీయు వాహనదారులు పౌర సరఫరా విభాగంలో పలు అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు డీలర్లు పౌరసరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ మేరకు అన్ని ప్రాంతాల ఎండీయుల తో సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈనెల 20వ తేదీన పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

## విద్యుత్ షాక్ తో లైన్ మెన్ కు తీవ్ర గాయాలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు: రాచర్ల మండలంలోని అనుమలవీడు సచివాలయ పరిధిలో విద్యుత్తు లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ నాయక్ కు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. నాయక్ పాలకవీడు చెరువు కట్ట సమీపంలో విద్యుత్ స్తంభంపై విద్యుత్ మరమ్మత్తు పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు సరఫరా కావడంతో ఆ షాక్ తో నాయక్ స్తంభం పై నుండి కిందపడిపోయాడు.కాలికి,చేతికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు విద్యుత్ అధికారులతో పాటు 108 కి సమాచారం అందించడంతో వారు వచ్చి ప్రథమ చికిత్స నిర్వహించి వెంటనే గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి ఇబ్బందికరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాల తరలిస్తున్నట్లు సమాచారం.

## రైలులో అక్రమ మద్యం రవాణా ఇద్దరు అరెస్ట్



అగ్ని న్యూస్,గుంటూరు: రైలులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని మంగళవారం గుంటూరు జిఅర్పి పోలీసులు అరెస్ట్ చేసారు. ఎస్ ఐ వేంకటాద్రి తెలిపిన వివరాల ప్రకారం పేరేచర్లకు చెందిన రవికుమార్, సాంబయ్య ఇద్దరు హైదరాబాద్ కు వెళ్లి తెలంగాణా మద్యం తీసుకుని రైలులో గుంటూరుకి చేరుకున్నారు. ఎస్ ఐ తమ సిబ్బందితో రైల్వేస్టేషన్ లో తనిఖీలు చేయగా ఇద్దరి బ్యాగులో 40 తెలంగాణా మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశామన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

# 10 రోజుల్లో న్యాయం జరగాలి



### - లేదంటే కుటుంబమంతా నిరసన దీక్ష
### - జేసీ ప్రభాకర్ రెడ్డి

అగ్ని న్యూస్,అనంతపురం: వైకాపా ప్రభుత్వ హయాంలో బస్సుల కొనుగోలు విషయంలో తమను దొంగలంటూ జైలుకు పంపారని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."నా బస్సులపై తప్పుడు కేసులు నమోదు చేశారు.బీఎస్ 3 వాహనాలు అమ్మినవారు, రిజిస్ట్రేషన్ చేసినవారు ఇంటికి పోయారు. 10 రోజుల్లో నాకు న్యాయం జరగాలి.లేదంటే నా కుమారుడు,కోడలు ఎస్పీ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తారు. నేను, నా భార్య డీటీసీ ఆఫీస్ ఎదుట నిరసన చేపడతాం.ఈ విషయం సీఎం చంద్రబాబు, ప్రభుత్వానికి సంబంధించింది కాదు. నా వ్యక్తిగత విషయం.. నాకు న్యాయం జరగాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటే పార్టీకీ రాజీనామా చేస్తా" అని జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు.



## సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనపై అవగాహన

అగ్ని న్యూస్,పెద్దారవీడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ రవి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి 2004 నాటికి పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 40 ఏళ్ల మధ్య వయసు ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది వారసత్వంగా వచ్చే ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం వ్యాధి యొక్క లక్షణాలు రక్త కణాలు తగ్గడం, కళ్ళు పసుపు రంగు మారడం, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం అలసట వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్, హెల్త్ సూపర్వైజర్ సుభాని, వెలుగు ప్రాజెక్ట్ సిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం: భావి భారత ప్రధాని,కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత,మాజీ జాతీయ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా జరిగాయి.ప్రభుత్వ హాస్పిటల్ లో సుమారు 200 మంది రోగులకు పండ్లు,ఫలహారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమికీ దీటుగా ఇండియా కూటమి బలాన్ని పెంచిన నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.పార్టీ కోసం తన సర్వశక్తులను త్యాగం చేసి దేశమంతా అనేక యాత్ర లు చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని చలించి పోయిన నేత రాహుల్ గాంధీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూసే విధంగా ప్రజాభిమానాన్ని పొందిన నేతగా రాహుల్ గాంధీ నిలిచారని తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సయ్యద్ జావిద్ అన్వర్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ అడిషనల్ సూపరిడెంట్ డాక్టర్ సావిత్రి,డాక్టర్ శ్రీనివాసరావు, శీలం రామకృష్ణారెడ్డి, నూతలపాటి దేవరాజ్, బాలనాగయ్య,సయ్యద్ ఇంతియాజ్,శ్రీను, రిజ్వాన్ సుభాని,బషీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాల ఎమ్మెల్యే కొండయ్య ను ఘనంగా సత్కరించిన మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య యాదవ్ ను మార్కాపురం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల శివ యాదవ్, గోమసాని కాశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వికలాంగుల పెన్షన్ 6000 పెంచిన సియం చంద్రబాబుకు ధన్యవాదాలు



### - ఒంగోలు టిడిపి పార్లమెంట్ (భిన్న ప్రతిభవంతుల విభాగం) ఉపాధ్యక్షుడు ఈరినేని గోపాల్

అగ్ని న్యూస్,ఒంగోలు: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకటించిన మాదిరిగా దివ్యాంగుల పెన్షన్ 6000 పెంచినందుకుగాను ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల,వయో వృద్ధుల సహాయ సంస్థ మాజీ చైర్మన్ గోనుగుంట్ల.కోటేశ్వరరావుకి అలాగే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల.అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఒంగోలు టిడిపి పార్లమెంటు విభిన్న ప్రతిభావంతుల విభాగం ఉపాధ్యక్షుడు ఈరినేని. గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వృద్ధులకు, వితంతువులకు 4000 పెంచారని గతంలో కూడా ఒకే విడతలో దివ్యాంగులకు పెన్షన్ పెంచిన ఘనత నారా. చంద్రబాబు నాయుడు దక్కిందన్నారు. పక్క రాష్ట్రాలలో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే అత్యధిక పెన్షన్ నిరుపేదలకు అందనుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన రోజే పెన్షన్ ఫైల్ మీద సంతకం పెట్టడం పట్ల ఒక దివ్యాంగులె కాక వృద్ధులు, వితంతువులు, యావత్ సమాజం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబద్ధతకు హర్షతరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల తరఫున మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల,వయో వృద్ధుల సహాయ సంస్థ మాజీ చైర్మన్ గోనుగుంట్ల.కోటేశ్వరరావుకి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల.అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఒంగోలు టిడిపి పార్లమెంటు విభిన్న ప్రతిభావంతుల విభాగం ఉపాధ్యక్షుడు ఈరినేని. గోపాల్ బెస్తవారిపేట మండలం గల్లిజేరుగుళ్ల పంచాయతీ చెన్నుపల్లెలో ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

## నేడు మార్కాపురం డివిజన్ పరిధిలో కేంద్ర బృందం పర్యటన

అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ డివిజన్ కి సంబంధించిన తర్లుపాడు మండలంలోని పోతలపాడు, గానుగపెంట గ్రామాలలో గురువారం కేంద్ర బృందం పర్యటించనుందని మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులుడీ.బాలాజీ నాయక్ తెలిపారు.ఈ బృందం మధ్యాహ్నం గం.12:00 ల నుంచి గం. 1:10 ల వరకు యం.ఐ ట్యాంక్ ను పరిశీలించి అక్కడి రైతులతో ముఖాముఖి లో రబీ 2023 లో సాగు చేసిన పంటల వివరాల గురించి అడిగి తెలుసుకుంటారని, మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామంలో గం.1:30 నిమిషాలకు యం.ఐ ట్యాంక్ ను, అనంతరం పెద్దారవీడు మండలంలోని గోబ్బురులో పీ.ఆర్ ట్యాంక్ను కేంద్ర బృందం పరిశీలించడం జరుగుతుందన్నారు.కేంద్ర బృందంలో సభ్యులుగా మన్ను జి ఉపాధ్యాయ్, యం అండ్ ఏ డైరెక్టర్ సి.డబ్ల్యు.సి ఆంధ్రప్రదేశ్, యస్.సీ. కశ్యప్, ఎనిమల్ హస్బెండరీ డిప్యూటీ డైరెక్టర్ న్యూ ఢిల్లీ, మదన్ మోహన్ మౌర్య, డిప్యూటీ డైరెక్టర్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిపార్ట్మెంట్ న్యూ ఢిల్లీ,అనురాధ భట్నా, నీతి ఆయోగ్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ న్యూ ఢిల్లీ వారు పర్యటించడం జరుగుతుందని తెలిపారు.

## ఫార్మసీ ఫలితాల్లో జార్జి కళాశాల విద్యార్థుల ప్రతిభ





అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్ర కేసరి యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో జార్జ్ బీఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో దాసరి స్మైలీ, షేక్ నస్రీన్, కొప్పుల హర్షిత మొదటి మూడు స్థానాల్లో ఉత్తీర్ణత సాధించారు.ఈసందర్భంగా కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజా జయరావు విద్యార్థులను అభినందించారు. అలాగే ఆంధ్ర కేసరి వైస్ చాన్సలర్ ఎం. అంజిరెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ హరిబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కేవీఎన్ రాజు తదితరులు జార్జిఫార్మసీ కళాశాల విద్యార్థులను అభినందించారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల అక్రమ తొలగింపు ఆపాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఏపీ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం కార్మికులపై బెదిరింపులు, అక్రమ తొలగింపులు చర్యలను అరికట్టాలని కోరుతూ స్థానిక ఎంఈఓ కు సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో కార్మికులుగా గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికి ప్రభుత్వం బిల్లులు సక్రమంగా చెల్లించకపోయినా అప్పులు చేసి సైతం పథకాన్ని కొనసాగించారని అన్నారు.తమ కుటుంబం లో పిల్లలకు ఉన్న లేకపోయినా అప్పులు తెచ్చి స్కూల్లో వంట చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం మారడంతో కొందరు వ్యక్తులు మీరు మానుకోవాలని, రాజీనామా చేయాలని బెదిరింపులకుపూనుకొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో, బిల్లులతో పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ బిల్లులు, మెస్ ఛార్జీలు పెంచాలని గతంలో అనేక పోరాటాలను నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షులు టి గురునాథం, కొండమ్మ, మరియమ్మ, నాగిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా వ్యాది నివారణపై అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని జమ్మనపల్లి గ్రామ ఎస్టి కాలనీలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం వైద్య బృందం,వెలుగు అధికారులు బుధవారం నిర్వహించారు. ఎస్ టి కాలనీలోని 50 మందికి సికిల్ సెల్ అనీమియా వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మాట్లాడుతూ శరీరానికి తగినంత నీటిని త్రాగుతూ సమతుల పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా జన్యుపరమైన లోపాల వలన వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీఎం రమేష్ బాబు, ఎమ్మెల్ హెచ్ పి నవీన్, ఆశ వర్కర్లు, వివో ఏ, వైద్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై యంపిజె ఆధ్వర్యంలో విద్యా జాగృతి ఉద్యమం



అగ్ని న్యూస్, మార్కాపురం: విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ శాఖ జూన్15 నుండి జులై 15..2024 వరకు మసోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా నేడు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి శ్రీదేవిలను యంపిజే నాయకులు కలిసి మరియు పాఠశాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన నూతన ఎడ్యుకేషనల్ పాలసీని గత రాష్ట్ర ప్రభుత్వం అమలుకు ప్రయత్నం చేసిన దరిమిలా రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యంగా సీబిఎస్ఇ సిలబస్ ను రాష్ట్రంలోని చాలా విద్యాసంస్థలలో ప్రవేశ పెట్టడం ద్వారా మాతృభాషను పూర్తిగా నిర్మూలన దిశగా ప్రయత్నం చేయడం జరిగింది. సీబిఎస్ఇ సిలబస్ లో రెండవ భాషను ఒకటికే అవకాశం ఉన్నందున తెలుగు లేదా ఉర్దూ భాషను ఎన్నుకొనవలసి రావడంతో విద్యార్థులు గందరగోళ పరిస్థితులలో ఉన్నారు. ఉర్దూ భాషను పూర్తిగా నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రయత్నం చేసినట్లయిందన్నారు. సీబిఎస్ఇ లో పదవ తరగతిలో నేరుగా చేర్చుకునే అవకాశం లేకుండా ఉండటంతో చాలా మంది నిరుపేదలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడంలో సమస్యలను ఎదుర్కొంటున్న పరిస్థితి దాపురించిందని, నాడు- నేడు లో 80 శాతం వరకు అదనపు తరగతుల నిర్మాణం జరిగిన, మిగతావి ఆగి విద్యార్థులు ఇబ్బందులు గురి అవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో మంత్రి బొత్స ప్రభుత్వ పాఠశాలలకు కరెంటు బిల్లులను కడతామని చెప్పి గత సంవత్సరం నుండి బిల్లులను కట్టకపోవడంతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రతి పాఠశాలలో పిఎస్, ఎన్ఎస్, గణితం, సోషల్ తదితర సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థినీ, విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, స్కూల్ కిట్స్ స్కూల్ ప్రారంభ సమయానికి అందలేక పోవడం ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు 35% మాత్రమే రావడంతో విద్యార్థులు ఇబ్బందులు గురౌతున్న పరిస్థితి క్షేత్ర స్థాయిలో కనబడుతుందన్నారు. అలాగే మూడవ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు కలిపి ఉంచే జీఓ నెంబర్..117ను రద్దు చెయ్యాలని యంపిజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు.ఈ సమస్యలను నూతన ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని, పాఠ్యపుస్తకాలు విద్యార్థులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సీబిఎస్ఇ సిలబస్ ను ఎత్తివేయాలని, నాడు- నేడు లో ఆగిపోయిన అదనపు గదుల నిర్మాణం పూర్తి చెయ్యాలని షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు.ఈ సమస్యలే కాకుండా విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించబడెందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించెందుకు యంపిజే ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపిజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, జిల్లా నాయకులు షేక్ జహీర్, నాగూర్ మీరావలి, పట్టణ నాయకులు షేక్ ఖాశింసా, షేక్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# గతమెంతో ఘనం నేడు హీనం

**- తర్లుపాడు ఆరోగ్య కేంద్రం లో నాడి పట్టే నాథుడే కరువు**

**- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బంది ఇబ్బంది పడుతున్న రోగులు**










అగ్ని న్యూస్,తర్లుపాడు: తర్లుపాడులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంది. నేడు హీనంగా మారింది. గత పది రోజుల నుండి తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు వైద్యశాలకు రాకుండా వివిధ సాకులతో ఉన్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. పది కిలోమీటర్ల దూరం నుండి ఇక్కడికి వచ్చిన రోగులు డాక్టర్ లేదని సిబ్బంది చెప్పడంతో వెనుకకు తిరగడం జరుగుతోంది. ఇలా రోగులు పది రోజులనుండి ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్,డాక్టర్ సోనియా విధులు నిర్వహిస్తున్నారు.వీరు ఇరువురు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టం వచ్చినట్లు రావటం ఇష్టం వచ్చినట్లు వెళ్ళటం జరుగుతుంది. ఒక్కో రోజు ఇద్దరు కూడా విధులకు హాజరు కారు. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సెలవులో ఉన్నారని మరో డాక్టర్ కూడా వివిధపనులపై వెళుతున్నారని వివిధ సాకులతో ఇద్దరు కూడా ఆరోగ్య కేంద్రానికి రావట్లేదు,దీనితో తర్లుపాడు ఆరోగ్య కేంద్రంలో నాడి పట్టే నాథుడే లేరు ఎవరైనా వృద్దులు వస్తే ఏయన్ యమ్ లు ఇంజక్షన్, మందులు ఇచ్చి పంపిస్తున్నారు.కొందరు రోగులు ఇదేమి ఖర్మ అంటూ మార్కాపురం ప్రయివేటు హాస్పిటల్ కు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది.గతంలో డాక్టర్ కాటమాల రాహుల్ ఉన్న సమయంలో 225 ఓపి లు వస్తుండగా, డాక్టర్ వంశీ కృష్ణ ఉన్నప్పుడు 100 ఓపి లు వస్తుంటే ప్రస్తుతం 20ఓపి లు రావటం గగనం అయ్యింది. 104 వాహనానికి కూడా ఒక డాక్టర్ వెళ్లాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఏ గ్రామానికి వైద్యులు వెళ్లిన దాఖలాలు లేవు.దీనితో 104 వాహనాలు గ్రామాలకి వెళ్లి నామమాత్రంగా ఏయన్ యమ్ ల తో వైద్య శిబిరాలు నిర్వహించి వస్తున్నారు. గతంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కాన్పులు గణనీయంగా చేశారు. ప్రస్తుతము కాన్పులే అనుభవం వున్నా సిబ్బంది లేకపోవటం తో మార్కాపురం వెళ్లి ప్రయివేట్ ఆసుపత్రి లో వేలకు వేలు వెచ్చించె పరిస్థితి వచ్చిందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనుభవం వున్న డాక్టర్ లనునియమించి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోని పేదలకు మేలు జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## జన సేన నాయకుల సంబరాలు



అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలో అనంపల్లి గ్రామక్రాస్‌లో మండల జన సేన అధ్యక్షులు పుట్టా బాలకృష్ణ ఆధ్వర్యంలో జన సేన రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి గా బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా వారి పాలన లో రాష్ట్ర ఎన్డీఏ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జన సేన నాయకులు కార్యకర్తలు, బీజేపీ నాయకులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ,గిద్దలూరు బీజేపీ పట్టణ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ, కోలా రంగసాయి, పార్లపల్లి శ్రీనివాసులు,బెల్లంకొండ సాయన్న, ఆసుల రమేష్, బత్తిన కృష్ణయ్య, అల్లి ప్రభాకర్ నాయుడు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## గోవా మద్యం నిలువ ఉంచిన వ్యక్తి అరెస్ట్



అగ్ని న్యూస్ కొమరోలు : మండలం గోపాలునిపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం నిలువ ఉంచిన వ్యక్తిని బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 40 (750ఎం.ఎల్) మద్యంబాటిల్లను స్వాధీనం చేసుకున్నామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ కొండారెడ్డి వెల్లడించారు. పట్టుబడ్డ మద్యం గోవా రాష్ట్రానికి చెందిన మద్యం గా గుర్తించామని సీఐ వెల్లడించారు. అలానే మద్యం కొనుగోలు మరియు విక్రయానికి సహకరిస్తున్న మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లుగా సీఐ కొండారెడ్డి తెలిపారు. అక్రమంగా మద్యం నిలువు ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని సీఐ కొండారెడ్డి చెప్పారు.



# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల పట్టణం లో బుధవారం హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల్లో పెద్ద సంఖ్యలో హిందూ యువత శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో శివాజీ మహరాజ్ యొక్క జీవితం గురించి వివరించారు. కార్యక్రమంలో ఆరెస్సెస్ ప్రతినిధులు కిరణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.








Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)